www.prajapakshams.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి | భద్రాద్రి
శుక్రవారం | 04 | ఏప్రిల్ | 2025
పేజీలు 8

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఇల్లులు దగ్ధం

-ఒకరు సజీవ దహనం
-రూ 5లక్షల మేరక ఆస్తి నష్టం






# ముంచుకొస్తున్న ముహూర్తం





- కొనసాగుతున్న నవమి ఏర్పాట్లు
- వేసవి తాపాన్ని తగ్గించేందుకు తొలిసారిగా మస్టి ఫాగ్
- నేడు భద్రాద్రిలో తుమ్మల పర్యటన
- నేటి నుండి నవాహ్నిక మహోత్సవాలు

**ప్రజాపక్షం/భద్రాచలం :** దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచలంలో ఈ నెల 6న జరగబోయే శ్రీరామనవమి, మరుసటి రోజు జరిగే పట్టాభిషేక మహోత్సవం ముహూర్తం ముంచుకొస్తున్న వేళ ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. ఇందులో భాగంగా ఇప్పటికే ఆలయం చుట్టు పరిసరాలతో పాటు,

మిగతా 2లో..

## హెచ్‌సియు భూముల వేలం ఆపాలి

-యూనివర్సిటీలో ప్రజాస్వామ్య వాతావరణం కల్పించాలి
-విద్యార్థులపై నిర్బంధం దుర్మార్గపు చర్య
-విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి ఇల్లు ముట్టడి
-అడ్డుకున్న పోలీసులు - అర్బన్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల వేలం ప్రభుత్వం వెంటనే ఆపాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. గురువారం ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, జార్జ్‌రెడ్డి పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఖమ్మం శ్రీశ్రీ సర్కిల్ నుండి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటి ముట్టడికి వెళ్తున్న విద్యార్థి సంఘాల

మిగతా 2లో..

## రాష్ట్ర వ్యాప్తంగా మెరుగైన విద్యుత్



- ఆర్థిక పరిస్థితులు బాగలేకపోయినా ప్రజల అవసరాలను నెరవేరుస్తున్నాం..
-మంత్రి పొంగులేటి

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** రాష్ట్ర వ్యాప్తంగా మెరుగైన విద్యుత్‌ను అందించేందుకు ప్రభుత్వం సబ్‌స్టేషన్లను డెవలప్ చేస్తుందని, రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచాశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం రూరల్ మండలంలో విస్తృత స్థాయిలో పర్యటించారు. ఇందులో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటిపరిధిలోని మద్దులపల్లిలోబీటీరోడ్డు,వరంగల్‌క్రాస్ రోడ్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్, ఖమ్మంరూరల్ మండలంలోని గూడూరుపాడులో బీటీరోడ్డు, కస్నాతండలో బీటీరోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. అలాగే కాచిరాజుగూడెం, ఎంవీ,పాలెంలో పరామర్శలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు..సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్ల గుర్రంలా పరుగులు పెడుతుందన్నారు. ఆర్థిఖ పరిస్థితులు సరిగలేకున్నా ప్రజల అవసరాలను తల తాకట్టు పెట్టైన తీరుస్తామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన 15నెలల కాలంలో అన్ని శాఖలను ప్రక్షాలన చేసి, ప్రజలకు మేలు చేసే పనులను ప్రభుత్వం చేస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలు ఏమి కోరుకుంటున్నారో వాటినే చేస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల రాజ్యం అని ఇందులో అందరు సుఖసంతోషాలతో జీవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో

మిగతా 2లో..

## రైతులు నేరుగా అమ్ముకునేలా చర్యలు




-రైతుబజార్‌లో దళారులకు అవకాశం ఇవ్వొద్దు
-మొక్కజొన్న కొనుగోళ్లకు అవసరమైన చర్యలు చేపడతాం
-రైతుబజార్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రైతులు తాము పండించిన కూరగాయలను నేరుగా రైతుబజార్‌లో అమ్ముకునేందుకు వీలుగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి ఖమ్మం నగరంలోని 44వ డివిజన్ శ్రీరాం నగర్‌లో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 58.50 లక్షలతో నిర్మించిన రైతుబజార్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ కూరగాయలు పండించే రైతులు సొంతంగా నేరుగా అమ్ముకునేందుకు సౌకర్యంగా ఉండాలని గతంలో ఏర్పాటు చేసిన రైతుబజార్‌లో ప్లాట్‌ఫాం, షెడ్లను పునర్ నిర్మించి

మిగతా 2లో..

# ముంచుకొస్తున్న ముహూర్తం

(మొదటిపేజీ తరువాయి)

మిధిలా స్టేడియంలో ఛాందినీవస్త్రాలతో పందిర్లు వేశారు. మిధిలా స్టేడియంలోని కళ్యాణ మండపాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. వెదురు తడికెలను మండపం పై భాగంలో అమర్చారు. వివిఐపి, విఐపి లు తాకిడి అధికంగా ఉండే అవకాశం ఉందనే సమాచారంతో గ్యాలరీని పెంచారు. భక్తులకు కావాల్సిన అన్ని రకాల సదుపాయాల కల్పనకు అధికారులకు విధులు కేటాయించారు. ఇప్పటికే గోదావరి తీరంలో భక్తులు సేదతీరేందుకు టెంట్లు సిద్ధం చేశారు. రెండు లక్షల లడ్డూలను సిద్ధం చేస్తున్నారు. తిరుకళ్యాణ మహోత్సవాల్లో భాగంగా భద్రాద్రి ఆలయం విద్యుత్ దీపాల కాంతులతో దేదీప్యమాన కాంతులీనుతోంది.

**మిస్ట్‌ఫాగ్...**

ఈ ఏడాది సరికొత్తగా వేసవి తాపాన్ని తగ్గించేందుకు కళ్యాణ మండపం ప్రాగణంలో మిస్ట్‌ఫాగ్ ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ మిస్ట్‌ఫాగ్ (పొగమంచు) మండపంలో ఉండే వేడిని క్రమంగా తగ్గించడంతో పాటు ఉపశమనాన్ని కూడా కలిగించనుందని కలెక్టర్ ఇప్పటికే చెప్పారు. రామవవమి, పట్టాభిషేకం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 200 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై ఇప్పటికే ఎస్‌పి రోహిత్ రాజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. రామనవమి, పట్టాభిషేకం సమాచారాన్ని భక్తులు తెలుసుకునేందుకు క్యూఆర్‌కోడ్ సిద్ధం చేశారు. దీనిని స్కాన్ చేస్తే సేవలు, పరిసరాలు, ఇతర సదుపాయాల సమాచారం మొబైల్ ఫోన్‌లోనే తెలుసుకోవచ్చు.

**నేడు భద్రాద్రి తుమ్మల పర్యటన...**

శ్రీరామ నవమికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేడు భద్రాచలంలో పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారు.

**నేటినుండి నవాహ్నిక మహోత్సవాలు...**

సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శుక్రవారం నుండి నవాహ్నిక మహోత్సవాలు నిర్వహించనున్నారు. అగ్నిప్రతిష్ట, ధ్వజారోహణంతో అసలు ఉత్సవం ప్రారంభమవుతుంది. 5వ తేదిన ఎదుర్కోలు ఉత్సవం, 6న శ్రీరామ నవమి, 7న పట్టాభిషేకం, రథోత్సవం నిర్వహించనున్నారు. 8వ తేదిన సదస్యం, 9న తెప్పోత్సవం, 10న ఊంజల్ సేవ, 11న వసంతోత్సవం, 12న చక్రతీర్థం, పూర్ణాహితి, శేషవాహన సేవ, ధ్వజరోహణం, ద్వాదశ ఆరాధనలు, శ్రీపుష్పయాగంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం కానున్నాయి.

# రాష్ట్ర వ్యాప్తంగా మెరుగైన విద్యుత్

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెస్ యువజన సంఘం నాయకులు రాంరెడ్డి శ్రీచరణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజ్మిల్‌ఖాన్, ఆర్‌డీఓ నర్సింహారావు, తహశీల్దార్ రాంప్రసాద్, ఏసీపీ తిరుపతిరెడ్డి, విద్యుత్‌శాఖ ఏడీ రామకృష్ణ, ఏఈ జిల్లా ప్రభాకర్‌రావు, సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణకుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీర రామ్మూర్తి, జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, చెరుకుపల్లి భాస్కర్, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమతి సభ్యులు దండి రంగారావు, వెంపటి సురేందర్, వెన్నం భాస్కర్, పొన్నెకంటి రామకృష్ణ, వెంపటి రాము, యువజన సంఘం సభ్యులు మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, ఘనపారపు ఉపేందర్, మిరియాల నరుణ్‌తేజ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్‌బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తేజావత్ పంతుల్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి, ధరావత్ రామ్మూర్తినాయక్, బండి జగదీష్ తమ్మినేని నవీన్, భూక్య సురేష్‌నాయక్, అజ్మీర అశోక్‌నాయక్, తిప్పని రాజశేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కళ్లెం వెంకట్‌రెడ్డి, ఏటుకూరి సుధాకర్, కందుకూరి వెంకటనారాయణ, చింతమళ్ల రవి, ఆరెంపుల రామయ్య, పొన్నెకంటి యాకూబ్, గునిగంటి సురేష్, మహేష్ పాల్గొన్నారు.

# ఒక్క సంతకంతో గిరిజనులకు న్యాయం




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** సీఎం రేవంత్‌రెడ్డి ఒక్క సంతకంతో రాష్ట్ర వ్యాప్తంగా ట్రైకార్ రుణాలు పొందిన గిరిజనులకు సబ్సిడీ అందుతుందని, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి బోడ వీరన్న, సేవలాల్ సేవ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ అన్నారు. గురువారం ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని జలగంనగర్‌లో గల మండల పరిషత్ క్యాలయం ఎదుట సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...2019 నుండి 2023 వరకు మంజూరైన ట్రైకార్ రుణాల సబ్సిడీ 219కోట్లు ఉందన్నారు. ఇవి రాకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 30వేల మంది కిరాణషాలు, ఆటోలు, కార్లు, పాడిపరిశ్రమలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కానీ ప్రభుత్వం దీనిని రద్దు చేసి రాజీవ్ యువవికాసం తీసుకురావడానికి తీవ్రంగా వ్యవతిరేకిస్తున్నామన్నారు. స్కీంకు తాము వ్యతిరేకం కాదని, గిరిజనులను వంచిచేలా చేయడాన్ని తప్పు పడుతున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 5లోపు తమ న్యాయమైన పోరాటంపై స్పష్టమైన వైఖరిని తెలపకుంటే ఛలో హైదరాబాద్ ముట్టడికార్యక్రమాన్ని చేపడతాం అన్నారు. అనంతరం సూపరిండెట్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య నాయకులు ధరావత్ కృష్ణ, బోడ రమేష్, భూక్య నరసింహ, బోడ భాస్కర్, ధరావత్ కృష్ణ, బోడ రమేష్, భూక్య నరసింహ, బోడ భాస్కర్, సేవాలాల్ సేన నాయకులు సురేష్‌నాయక్, సంతోష్‌నాయక్, రాజేష్‌నాయక్, సృజన్‌నాయక్, గిరిజన సంఘం, మండల కార్యదర్శి భూక్య నాగేశ్వరరావు, భూక్య శ్రీను, భూక్య సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నేరుగా అమ్ముకునేలా చర్యలు





(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పేద రైతుల కోసం కలెక్టర్ మంచి హృదయంతో ఈ పనులు పూర్తి చేశారని తెలిపారు. రైతుబజార్‌లో పంటలు పండించే రైతులకు మాత్రమే స్థానం ఇవ్వాలని దళారులకు ఎట్టి పరిస్థితుల్లో అవకాశం ఇవ్వకూడదని మంత్రి తెలిపారు. ఖమ్మం చుట్టు పక్కల ఉన్న రైతులు నేరుగా వచ్చి అమ్ముకోవాలని తద్వారా రైతులకు ఒక రూపాయి మిగలడంతో పాటు నగర ప్రజలకు తాజా కూరగాయలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను త్వరలో ప్రారంభించేలా మార్కెటింగ్ శాఖ సంచాలకులకు ఆదేశాలు ఇస్తామని మంత్రి తెలిపారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు లాభం చేకూరేలా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంలో భాగంగా రైతుబజార్లు ప్రారంభించామన్నారు. రైతులు ఏ పంటలు పండించాలి, ఎలా పండించాలనే అంశాలపై దృష్టిసారించాలన్నారు. లాభసాటి సాగు గురించి జిల్లాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టి పెట్టారని కలెక్టర్ తెలిపారు. మధ్యవర్తులను నివారిస్తూ రైతులకు అధిక లాభాలు వచ్చేలా రైతుబజార్లు ఏర్పాటు చేశామని తెలిపారు. రూ. 35 లక్షలతో గాంధీ చౌక్ వద్ద మరో మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని నెల రోజుల్లో ఆ మార్కెట్‌ను సిద్ధం చేస్తామన్నారు. రైతులు పండించిన పంటలకు మంచి ధర లభించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు లభిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ, నల్లమల వెంకటేశ్వరరావు, గుడిపూడి జగదీష్, మందడపు మనోహర్, ఎస్టేట్ ఆఫీసర్ శ్వేత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సియు భూముల వేలం ఆపాలి





(మొదటిపేజీ తరువాయి)

నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు, విద్యార్థి సంఘాల నాయకుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. దీనితో కొద్ది సేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి అర్బన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి మస్తాన్, జార్జ్‌రెడ్డి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు మంద సురేష్ లు మాట్లాడుతూ విద్యార్థుల అక్రమ అరెస్టులను ప్రభుత్వం వెంటనే ఆపాలని, కేసులను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వ విద్యాలయంలో ప్రజాస్వామ్య వాతావరణాన్ని కల్పించాలన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేయాలనే ఆలోచనను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, నిర్బంధాన్ని విధించడం దుర్మార్గపు చర్య అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా రాష్ట్రంలో పరిపాలన సాగుతుందన్నారు. తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థుల పట్ల, విద్యార్థి సంఘాల నాయకుల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదన్నారు. విశ్వ విద్యాలయాల్లో ప్రశాంత వాతావరణాన్ని కల్పించాల్సిన ప్రభుత్వమే విద్యార్థులపై దమనకాండను ప్రదర్శించడం హేయమైన చర్య అన్నారు. హెచ్‌సియు భూములను అమ్మేందుకు అక్కడి అడవులను చదును చేయాలనే పేరుతో బుల్‌డోజర్లు, జేసిబిల ద్వారా చెట్లను తొలగించే కార్యక్రమం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి భూముల వేలాన్ని ఆపాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాగం లోకేష్, సుధాకర్, శివ, నాగులమీరా, రాజు, అజయ్, వంశీ, వినోద్, మనోజ్, సాగర్, భాను, ఉదయ్, ప్రతాప్, గోపి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల అరెస్ట్




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మం రూరల్ మండల ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి, బూర మనోజ్, సభ్యులను పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. హైదరబాద్ సెంట్రల్ యూనివర్శిసిటీ విద్యార్థులపై లాఠీచార్జ్ నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన సెక్రటేరియేట్ ముట్టడికి వెలుతుండగా..ప్రభుత్వం నిర్ణయం మేరకు తెల్లవారుజామున ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ..న్యాయమైన పోరాటం చేస్తున్న విద్యార్థులపై జరగుతన్న దాష్టీకానికి అండగా నిలిచేందుకు వెలుతున్న తమపై నిర్భందాలు సృష్టించడం సరికాదన్నారు. ఇటువంటి వాటికి విద్యార్థి సంఘాలు భయపడేది లేదన్నారు.

# ఆరున పర్ణశాల వద్ద సీతారాముల కళ్యాణం



-భద్రాద్రి తరహాలో ముత్యాల తలంబ్రాలతో కళ్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కొలిచిన వారికి కొంగు బంగారమై వెలుగొందుతున్న ఇందిరా నగర్ (పర్ణశాల) శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం నందు ఈనెల ఆరున సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో వనం వెంకటనర్సింహారావు తెలిపారు. గురువారం రామాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు చావా నారాయణరావు , ఆలయ అర్చకులు నారాయణ కృష్ణ కిషోర్ తో కలిసి వారు మాట్లాడుతూ గత పదేళ్లుగా పర్ణశాల రామాలయం వద్ద భద్రాచలం తరహాలో సీతారాముల కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ముత్యాల తలంబ్రాలు ప్రత్యేకమని వారు తెలిపారు. ఆలయంలో గతంలో ఎన్నడు లేనివిధంగా వసంత నవరాత్రి సహిత కళ్యాణ మహోత్సవం జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. అందులో భాగంగా ఉగాది రోజు నుంచి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈనెల ఐదున శ్రీ సుదర్శన హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరున శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులకు ముత్యాల తలంబ్రాలు, తీర్థప్రసాదాలు అందించనున్నట్లు తెలిపారు. సాయంత్రం ఆరు గంటలకు ఊరేగింపు మహోత్సవం జరుగుతుందని తెలిపారు. ఇందరా నగర్, చైతన్య నగర్, శ్రీనగర్ కాలనీలలో ఊరేగింపు ఉంటుందని తెలిపారు. కోలాట, డప్పు బృందాలు, బాణాసంచా నడుమ ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఈ ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా చెక్క భజన ఉంటుందన్నారు. కళ్యాణ మహోత్సవంతో పాటు ఊరేగింపు మహోత్సవంలో వేలాది మంది భక్తులు హాజరుకానున్నారన్నారు. ఏడున ఉదయం సీతారామచంద్రస్వామి పట్టాభిషేకం ఉంటుందని తెలిపారు. సాయంత్రం వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కొత్తా రవి, ఎర్రా బసవయ్య, కోమలి తదితరులు పాల్గొన్నారు.

**పసుపు దంపుల్ల వేడుక...**

ఈనెల ఆరున జరిగే శ్రీరామ నవమి సందర్భంగా ఇందిరా నగర్ పర్ణశాల వద్ద గత శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం నందు పసుపు దంపుల్ల వేడుకతో గురువారం కళ్యాణ క్రతువులను ప్రారంభించారు. కార్పొరేటర్ చావా మాధవి నారాయణరావు ఆధ్వర్యంలో పసుపు దంపుల్ల వేడుకను వైభవోపేతంగా నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# పారిశుద్ధం పట్ల నిర్లక్ష్యం చేయవద్దు

అదనపు కలెక్టర్ శ్రీజ



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** పారిశుద్ధం పనుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థ) పి.శ్రీజ హెచ్చరించారు. మండల కేంద్రంలో గురువారం పర్యటించారు. తొలుత ఏళ్ల తరబడి నత్తనడక సాగుతున్న నూతన గ్రంథాలయం పనులను పరిశీలించారు. సంబంధిత అధికారుల ను పని ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. పనులు శర వేగంగా పూర్తి చేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో కలియతిరిగారు. రాజీవ్ యువశక్తి పథకం కు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ కు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెల్ ను పరిశీలించారు. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను గురించి తెలుసుకున్నారు. మండల విద్యాశాఖాధికారి కార్యాలయం లో ఉన్నప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే ఏకరూప వస్త్రన్ని పరిశీలించారు. పాఠశాలలకు అందించే వస్త్రం సరిపడకపోతే, మిగులుగా ఉన్న పాఠశాలల వస్త్రం తెప్పించి విద్యార్థులకు సరిపడా సర్దుబాటు చేయాలి. నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీలలో కార్యాలయంలో డ్రైయినేజీ మురుగునీరు పేరుకుపోయి, దుర్గంధం వెదజల్లుతుందని, రోడ్లు చెత్త చెదారం ను పట్టించుకోవటం లేదని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకుఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి లను ఆదేశించారు. దోమల నివారణ మందును పిచికారి చేయంచాలని సూచించారు. పారిశుధ్యం పట్ల అప్రమతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, ఐకేపీ ఏపీయం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎదుర్కోళ్ల ఉత్సవం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ది గాంచిన స్వయంభూ జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఆది దంపతులను వధూవరులుగా ఆలంకరించారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వరుడుగా లోక పావనీలైన ఆలివేలుమంగ, పద్మావతి అమ్మవార్లను పెళ్లి కుమార్తెలుగా అలంకరించారు. ఆది దంపతులను వధూవరులుగా ఉన్న అలంకరణలో చూసి భక్తులు పరవశించారు. సుప్రభాత సేవ, సహాస్ర నామార్చన వంటి నిత్య కార్యక్రమాలతో పాటు యజ్ఞశాల యందు హోమాలు, పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు విజయ్ కృష్ణ, సాయి అభిలాష్ శర్మ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి స్నాతకం క్రతువును నిర్వహించారు. అనంతరం అర్చకులు, భక్తులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎదుర్కోళ్ల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి తరుపున పెళ్లి పెద్దలుగా ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి, ప్రధాన అర్చకుడు శ్రీనివాసశర్మ, ఉప ప్రధాన అర్చకులు మురళిమోహన్ శర్మ, వేద పండితులు సాయి అభిలాష్‌లు వ్యవహరించారు. అమ్మవారి తరుపున వేద పండితులు విజయ్‌కృష్ణ, అర్చకులు కాసుల నాటి రామకృష్ణశాస్త్రి, మారుతి రఘురామ కృష్ణ, మారుతి వెంకటరమణ వ్యవహరించారు. బ్రహ్మగా శ్రీ పురాణం రవికుమార్ శర్మ ఇద్దరి తరుపున మాట్లాడుకున్న మాటలను భక్తులకు అర్థమయే రీతిలో వివరించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఈవో కొత్తూరు జగన్‌మోహన్‌రావు, ధర్మకర్త ఉప్పల శ్రీరామ చంద్రమూర్తి, ఆలయ పర్యవేక్షకులు కె. విజయ్‌కుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, మురళిమోహన్‌శర్మ, రాజీవ్ శర్మ, వేద పండితులు, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** మండల పరిధిలోని చింతగుర్తి గ్రామంలో గల శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయం నిర్మించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం నుంచి మూడు రోజుల పాటు వేడుకలను నిర్వహించనున్నారు. వేడుకల్లో భాగంగా తొలిరోజు కంకణాదారణ, గణపతి హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్ర, శనివారాలు ఆలయంలో హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. హోమం కార్యక్రమంలో పలువురు దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ నెల ఆరున శ్రీరామ నవమి సందర్భంగా సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## రాములోరి కళ్యాణానికి గోటి తలంబ్రాలు సిద్ధం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** శ్రీరామనవమి సందర్భంగా రామదాసు ధ్యాన మందిరం లో శ్రీరాములోరి కళ్యాణం నిర్వహించేందుకు అర్చకులు తగిన ఏర్పాట్లు చేశారు. కళ్యాణం కు అవసరమైన తలంబ్రాలు స్థానిక భక్తులు సిద్ధం చేశారు. గత మూడు రోజులుగా ధ్యాన మందిరంలో గోటి తలంబ్రాలు తయారు చేశారు. వాటిని గురువారం మందిరంలో ప్రత్యేకంగా పసుపుకుంకమ ను కలిసి తలంబ్రాలను సిద్ధం చేశారు. ఈ నెల 6 న శ్రీరామనవమి ని రామదాసు ధ్యాన మందిరంలో వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు శ్రీరామ నామంతో భజన చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సౌమిత్రి రమేష్, స్థానిక భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాల్లో ప్రధాని చిత్ర పటం ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** రేషన్ దుకాణాల్లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వర రావు తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి పిలుపుమేరకు గురువారం రేషన్ దుకాణాల్లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటం ఏర్పాటు చేయాలని జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మోడీ చిత్ర పటాన్ని ఎర్రుపాలెం రేషన్ డీలర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చేటటువంటి పథకాలలో నాగర్ కర్నూలు కేంద్రం వాటా ఎక్కువగా ఉన్నందున ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కందుకూరి కృష్ణయ్య, చల్లా సురేష్, మోహన్‌రావు, ప్రేమ్‌కుమార్, నవీన్, వేణు, లింగయ్య, దయాకర్, రుబేను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి మోడల్ స్కూల్‌ను సందర్శించిన అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసాచారి




**ప్రజాపక్షం/పెనుబల్లి:** పెనుబల్లి మండలం మోడల్ స్కూల్ గురువారం అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసాచారి సందర్శించారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఆయన ఆకస్మిక తనిఖీకు వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల పనితీరు పట్ల ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి తరగతి పరీక్షలు ముగిసినందున మోడల్ స్కూల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచినందుకుగాను, విద్యార్థులను క్రమశిక్షణతో తయారు చేసేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. మోడల్ స్కూల్ ను విద్యార్థుల సంఖ్య పెరిగేలా విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించే విధంగా ఉపాధ్యాయులు అత్యుత్తమ శ్రద్ధ వహిస్తున్నారని ప్రిన్సిపాల్ టి.రూపస్ డైరెక్టర్‌కు వివరించారు. భవిష్యత్తులో టేకులపల్లి మోడల్ స్కూల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని డైరెక్టర్ శ్రీనివాస చారి కి తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ నాయకుల అరెస్ట్



ప్రజాపక్షం/లక్ష్మీదేవిపల్లి : లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం నందు ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు జర్పుల ఉపేందర్ ను బుధవారం రాత్రి లక్ష్మీదేవిపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూముల వేలాన్ని నిలిపివేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం సచివాలయం ముందు నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చామని అన్నారు. సచివాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని అన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని అడ్డుకుంటామని తెలిపారు.

## ఉపాధి కూలీలకు రోజుకు 600 వేతనం ఇవ్వాలి



ప్రజాపక్షం/జూలూరుపాడుః ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీలకు రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, ప్రతి కూలికి కూలి బీమా వర్తింప చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లానాయకులు బానోతు ధర్మ డిమాండ్ చేశారు. గురువారం జూలూరుపాడు మండల ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఉపాధి కూలీలకు గత సంవత్సరం రావలసిన పెండింగ్ వేతనాన్ని తక్షణమే చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా నాయకులు పారుపల్లి బాబురావు, రాయల సిద్ధు, మండల నాయకులు పైదా వెంకటేశ్వర్లు, కల్తి శేఖర్, లింగాల రాములు, బీ. బాబు, పి కృష్ణారావు, బి. జగదీష్, కళ్యాణ్, వి పండు,ఎన్ బాబు, కంగాల రంజిత్ కుమార్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




ప్రజాపక్షం/జూలూరుపాడుః జూలూరుపాడు మండల కేంద్రంలో వెంగన్నపాలెం గ్రామపంచాయతీ పరిధిలో భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వెంగ న్నపాలెం గ్రామపంచాయతీ కార్యదర్శులు లక్ష్మి నారాయణ, హరిబాబు గురువారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తీవ్ర ఎండల వల్ల పేదలకు మంచినీటి దాహాన్ని తీర్చేందుకు ఏర్పాటు చేసినందుకు వారిని అభినందించారు. బస్టాండ్ సెంటర్లో వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తూ మంచినీటి ఇబ్బందులు పడకుండా ఏర్పాటు చేశారని, ఈ చలివేంద్ర కేంద్రం అందరికీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి సిలివేరి నరసింహారావు, గుడిమెట్ల సీతయ్య, ఎస్కే కరీముల్లా, వేముల నరసింహారావు, మోట పోతుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలోకి మధుసూదన్‌రావు



ప్రజాపక్షం/ములకలపల్లి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ములకలపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి ఊకంటి మధుసూదన్‌రావు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఆయనను అనుముల శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జీవీకే మనోహర్, కుంజా ధర్మ, గోలి మాధసూదన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు గుగులోత్ శంకర్, యర్రంశెట్టి శ్రీనివాస్, ఆచన రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఛాయ్ క్లబ్ ప్రారంభం



ప్రజాపక్షం/సత్తుపల్లి: పట్టణంలోని వేంసూరు రోడ్ ఆర్టీసీ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఛాయ్ క్లబ్ టీ స్టాల్ ను పుర మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్ రిబ్బన్ కట్ చేసి గురువారం ప్రారంభించి, నిర్వహకులు శ్రీనివాస్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కొత్తకొత్త వెరైటీలతో, తేనీటీ ప్రియుల నోటిని తీపి చేయాలన్నారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎస్ కే.చాంద్ పాషా, గుంద్ర రఘు, మాజీ కోఆప్షన్ మెంబర్ తడికమళ్ల ప్రకాశరావు, బీఆర్ఎస్ నాయకులు మేకల నరసింహారావు, పూజల రవి, విజయ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా పీకే ఓసి ఉద్యోగుల అభినందన సభ

**అభినందన సభలో మణుగూరు ఏరియా జీఎం రామచందర్**




ప్రజాపక్షం/మణుగూరుః ప్రకాశం ఖని ఉద్యోగుల అభినందన సభ గురువారం ఘనంగా జరిగింది. గత నాలుగేళ్ల నుండి సింగరేణి కంపెనీ లెవల్ లో బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డు అందుకుంటూ వస్తున్నది. ఈ ఏడాది కూడా పీకే ఓసి ఒకవైపు ఉత్పత్తిలో, మరో వైపు యాంత్రిక సామర్థ్య వినియోగంలో మొదటి స్థానంలో ఉండడంతో మరో సారి అవార్డును ఖాయం చేసుకున్నది. ఈ నేపథ్యంలో పీకే ఓ సి ప్రాజెక్టు ఆఫీసర్ లక్ష్మి పతి గౌడ్ ఆధ్వర్యంలో గురువారం పీకే ఓసి ఉద్యోగులకు న్యూ సైట్ ఆఫీస్ లో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిఎం రామచందర్ హాజరయ్యారు. ఉద్యోగులకు ప్రశంసా పత్రాలతో, పాటు స్వీట్లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్, ప్రాతినిత్య సంఘం, ఐఎన్‌టియుసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు, సిఎంఓఐ బ్రాంచ్ అధ్యక్షులు కే. కృష్ణమూర్తి, ఏరియా సివిల్ ఏజీఎం డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, ప్రాజెక్టు ఇంజనీర్ వీరభద్రుడు, పి కే ఓ సి ఆపరేషనల్ మేనేజర్ సురేష్ కుమార్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకట్ రామారావు, ఎస్ఓటు జిఎం డి. శ్యాంసుందర్, డీజీఎం ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఎం. అనురాధ, ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ కుమార్ స్వామి, ఐఎన్ టియూసి పిట్ సెక్రెటరీ మల్లికార్జునరావు, ఇతర అధికారులు, పికేఓసి ఉద్యోగులు తదితరులు హాజరయ్యారు.

## ఎస్ఎంఎస్ ప్లాంట్ మెటీరియల్ షిఫ్టింగ్‌లో అనుమానాలు నివృత్తి చేయాలి



ప్రజాపక్షం/మణుగూరుః సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్ మెటీరియల్ షిఫ్టింగ్ లో సింగరేణి సంస్థకు కాంట్రాక్టర్ నష్టం చేస్తున్నారన్న విషయంపై తలెత్తిన అనుమానాలు నివృత్తి చేయాలని కోరుతూ గురువారం ఏరియా ఎస్ఓటు జిఎం డి. శ్యాంసుందర్‌కి వినతి పత్రం అందజేసినట్లు మణుగూరు సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంట్ లో నిర్దేశించిన గనులకు రోజుకో పది ట్రక్కుల మిక్సింగ్ బ్లాస్టింగ్ మెటీరియల్ మందును సైట్ మిక్సింగ్ స్లాట్ (ఎస్ఎంఎస్) ప్లాంట్ నుండి ఎక్స్ ప్లోజివ్ క్యారియర్ల ద్వారా పంపిస్తున్నారనానరు. దాంతో పాటు ప్లాంట్‌లోనేఆరు వందల లీటర్ల వాటర్ ను కూడా దొంగ చాటుగా నింపుకొని మొత్తం నీళ్లతో కలుపుకుని మెటీరియల్ గానే లెక్కలోకి చూపిస్తున్నారని బాబురావు అనుమానాన్ని వెల్లిబుచ్చారు. నిబంధనల ప్రకారం వే బ్రిడ్జి లో కాటా వేయకుండా వాటర్ పట్టొద్దని గతంలో ఉన్న డైరెక్టర్లు అన్ని ఏరియాల జిఎం లకు ఆదేశాలు ఇచ్చి ఉన్నారు కానీ అందుకు విరుద్ధంగా మణుగూరు ఎస్ఎంఎస్ ప్లాంట్ కాంట్రాక్టర్ అధికారుల కళ్ళుగప్పి లేదా వారితో అవగాహన కలిగి ఉన్నారో తెలియదు సింగరేణి సంస్థకు నష్టం చేస్తున్నారన్నారు. నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాల సాధనలో ఎండి బలరాం పిలుపుకు స్పందించి జనరల్ మేనేజర్‌ల నుండి జనరల్ మజ్దూర్ల వరకు ఇతర ఉన్నతాధికారులు కార్మికులు, అధికారులు, సూపర్వైజర్లు, కాంట్రాక్ట్ కార్మికులు తారతమ్యం లేకుండా పగలనకా, రాత్రనక ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కష్టపడి పనిచేస్తుంటే ఇలాంటి కాంట్రాక్టర్ల స్వార్థానికి కంపెనీ నష్టానికి గురవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను సేకరించిన సమాచారాన్ని ఏరియా యాజమాన్యానికి అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ అంశంపై వెంటనే సింగరేణి విజిలెన్స్ అధికారులతో సమగ్ర దర్యాప్తు జరిపించి వాస్తవం అయితే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండే విధంగా బాధ్యులపై కఠినమైన చర్యలు చేపట్టాలని కోరారు. అదే విధంగా ఎస్ఎంఎస్ ప్లాంట్ లో అతిచేష్టల అధికారిపై కూడా యాజమాన్యం దృష్టి పెట్టాలని ఆయన ఆ వినతిపత్రం లో యాజమాన్యాన్ని కోరినట్లు తెలిపారు.

## చిత్రం భళారే విచిత్రం..!

**-సీసీ రోడ్డు మధ్యలో చేతి పంపు**



ప్రజాపక్షం/ములకలపల్లి: ఓ దారిలో త్రాగునీటి సమస్యను పరిష్కారించేందుకు చేతి పంపును గ్రామ పంచాయితీ ద్వారా ఏర్పాటు చేశారు. అయితే ఆ చేతి పంపు ఓ కాంట్రాక్టర్‌కు ఇబ్బందిగా మారింది. సీసీ రోడ్డు నిర్మాణం చేయాలి నాకు వచ్చే నగదు జమ అయితే చాలు అనుకున్నారో ఏమో కానీ చేతి పంపును అలాగే ఉంచి సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. అసలు ఇలా ఏలా జరిగిందని పర్యవేక్షించాల్సిన అధికారిని అడిగితే నాకేమి తెలియదు అలా వేసేశారు కాంట్రాక్టర్ అని చెప్పడం కొస మెరుపు. ఈ చిత్రం చూసిన ప్రతి ఒక్కరు ఆహా చిత్రం భళారే విచిత్రం అంటూ గుసగుసలాడుతున్నారు. ఈవిషయంపై వివరాలు ఇలా ఉన్నాయి. ములకలపల్లి గ్రామ పంచాయితీలో గల వైయస్ ఆర్ నగర్ నందు 5లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేశారు. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టక ముందు ఈ గ్రామానికి త్రాగునీటి సమస్య లేకుండా చేసేందుకు పంచాయితీ వారు చేతి పంపును ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల మండలంలో పలు గ్రామాల్లో సీసీ రోడ్లుకు నిధులు మంజూరు చేయగా, వైయస్సార్ నగర్‌లో సదరు కాంట్రాక్టర్ సీసీ రోడ్డును మంచినీటి బోరును రోడ్డు మధ్యలో ఉంచి పోయడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో అభివృద్ధి పనులు పర్యవేక్షించాల్సిన అధికారులు ఎక్కడా ఉన్నారని, సీసీ రోడ్డు నిర్మాణం చేస్తుంటే పర్యవేక్షణ చేయలేదా అంటూ మండిపడుతున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు ప్రేక్షక పాత్రకే పరిమితమా... మండల కేంద్రంలోనే ఈ విధంగా ఉంటే మారుమూల గ్రామాల్లో పరిస్థితి ఏమిటని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.

## సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



ప్రజాపక్షం/కరకగూడెంః కరకగూడెం మండల పర్యటనలో భాగంగా చొప్పాలా గ్రామపంచాయితీ, తుమ్మలగూడెం పంచాయితీ, అనంతరం పంచాయితీ, పద్మాపురం పంచాయితీ పరిధిలోగల గ్రామాలలో 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన పలు సిసి రోడ్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి సీసీ రోడ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగా తక్షణమే స్పందించి తగు అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఇచ్చిన మాట ప్రకారంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయించి ప్రజల కష్టాలను తీరుస్తున్న ఎమ్మెల్యే పాయం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, పోలెబోయిన శ్రీవాణి, ఎర్ర సురేష్, రాందాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పందెం కాస్కో...!

**-బెట్టింగుల్లో నయా ట్రెండ్**
**-బంఫర్ బొనాంజా అంటూ యాప్‌ల ప్రమోషన్**
**-నిలువునా ముంచుతున్న ఐపిఎల్ ఆకర్షణలు**
**-బెట్టింగ్ యాప్‌లను నమ్మితే ఉన్నదంతా గోవిందా**
**-ఆఫర్ల పేరుతో జనాన్ని బురిడి కొట్టిస్తున్న వైనం**






ప్రజాపక్షం/ఖమ్మం టౌన్ : కొన్ని బెట్టింగ్ యాప్‌లు డిపాజిట్‌పై బోనస్‌లు, లాస్ అమౌంట్‌లపై బోనస్‌లతో ఆకర్షిస్తున్నాయి. బోనస్ పేరు చూడగానే చాలా మంది ఓసారి ప్రయత్నిద్దామనే ఉద్దేశ్యంతో బెట్టింగ్ ఊబిలోకి దిగుతున్నారు. తాజాగా ఐపిఎల్ సీజన్‌లో 50 శాతం రిఫండ్ పేరుతో కొన్ని యాప్‌లు ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. వాటిని నమ్మి నిలువునా మోసపోతున్నారు. ఐపిఎల్ ఆఫర్లతో ఆకర్షిస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్‌లను నమ్మితే గోవిందా.

**ఆఫర్ల పేరుతో ప్రచారం...**

ప్రస్తుతం ఐపిఎల్ సీజన్ నడుస్తుంది. సాధారణంగా వరల్డ్ కప్ మ్యాచ్‌లు జరిగే సమయంలో టివిలపై ఆఫర్లు ప్రకటించే వారు. ప్రస్తుతం ఐపిఎల్‌కు క్రేజ్ ఎక్కువగా ఉండడంతో ఈ టైములోనూ టీవీలపై ఆఫర్లను వివిధ కంపెనీలు ప్రకటిస్తున్నాయి. అలాగే మ్యాచ్ చూసే సమయంలోనూ తింటూ రిలాక్స్ అవ్వండి అంటూ ఫుడ్ డెలివరీ సంస్థలు ఆఫర్లు ఇస్తున్నాయి. పనిలో పనిగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు సైతం తమ సైట్‌లో ఆడితే ఆఫర్లు అంటూ విపరీతంగా ప్రచారం చేస్తున్నాయి. బెట్టింగ్ యాప్‌ల ఆఫర్లకు ఆకర్షితులైతే చేజేతులారా జీవితం నాశనం చేసుకున్న వాళ్లమవుతాం. సామాన్య, మధ్యతరగతి ప్రజలే టార్గెట్‌గా బెట్టింగ్ యాప్ సంస్థలు బంఫర్ బొనాంజా అంటూ ఆఫర్ల పేరుతో బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నారు. ఆఫర్ల పేరుతో జనాన్ని బురిడి కొట్టిస్తున్నారు.

**బోనస్ పేరుతో బురిడీ...**

కొన్ని బెట్టింగ్ యాప్‌లు డిపాజిట్‌పై బోనస్, లాస్ అమౌంట్‌పై బోనస్‌లతో ఆకర్షిస్తున్నాయి. బోనస్ పేరు చూడగానే చాలా మంది ఓసారి ట్రై చేద్దామనే ఉద్దేశ్యంతో బెట్టింగ్ ఊబిలోకి దిగుతున్నారు. తాజా ఐపిఎల్ సీజన్‌లో 50 శాతం రిఫండ్ పేరుతో కొన్ని యాప్‌లు ఆఫర్లు ప్రకటించాయి. ప్రతి యాప్‌కు సంబంధించిన నిర్వాహకులు తమ సైట్ పేరుతో ఒక టెలిగ్రామ్ ఛానల్ క్రియేట్ చేసి మ్యాచ్‌కు ముందు ఎవరు గెలుస్తారో ఓ టీమును అంచాన వేస్తారు. తాము చెప్పిన టీముపై బెట్టింగ్ వేస్తే 50 శాతం రిఫండ్ అంటూ ప్రచారం చేశారు. దీనితో పోయిన సగం డబ్బులు వస్తాయనే ఆశతో చాలా మంది బెట్టింగ్ వేయడానికి ముందుకొస్తున్నారు. కానీ తమ కష్టార్జితం సగం డబ్బులు పోతున్నాయనే విషయాన్ని గ్రహించలేకపోతున్నారు. బెట్టింగ్ యాప్‌లు ఇచ్చే బోనస్‌లు బోగస్ అని గుర్తించకపోతే మనం చేజేతులారా డబ్బులు పోగొట్టుకున్నట్లే. ఆఫర్ల వెనక మోసాలు తెలుసుకోకుండా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లతో చాలా మంది యువత బలైపోతున్నారు. ఇటువంటి యాప్‌లపై ప్రభుత్వం సీరియస్‌గా వ్యవహరించాలనే డిమాండ్ ఉంది.

**ఫిక్సింగ్ అంటూ...**

ఐపిఎల్ మ్యాచ్ కమర్షియల్ గేమ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ ఐపిఎల్‌లో ఫిక్సింగ్ ప్రచారం భారీ ఎత్తున సాగుతుంది. ఓ విధంగా చెప్పాలంటే ఆట ప్రారంభమయ్యే సమయానికి పిచ్ పరిస్థితి, వాతారణ పరిస్థితులు, ఆటగాళ్ల పామ్‌పై జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఇటీవల కాలంలో బెట్టింగ్ మాఫియా ఫలానా మ్యాచ్ ఫిక్స్ అని టాస్ గెలిచే టీము ఇదేనంటూ ప్రచారం చేస్తుంది. నిజంగా బెట్టింగ్ మాఫియా అంచనా నిజమైతే ఫిక్సింగ్ నిజమేనన్న అనుమానాలు మరింత బలపడుతున్నాయి. దీనితో బెట్టింగ్ మాఫియా మాటున ప్రిడిక్లఆన్స్ ఇస్తున్న వారి మాయలో పడి వారు చెప్పినవిధంగా బెట్టింగులు కాసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రిడిక్షన్ మాయలో పడి బెట్టింగ్‌కు బానిసలుగా మారే ప్రమాదం ఉంది.

**బెట్టింగ్ మాఫియా కుట్ర...**

ఐపిఎల్ సీజన్ వచ్చిందంటే బెట్టింగ్ మాఫియా రెచ్చిపోతుంది. ఆన్‌లైన్ యాప్‌లు, టెలిగ్రామ్ ఛానల్స్ , సోషల్ మీడియా ద్వారా మ్యాచ్ ఫిక్స్ అయిందని ఫలానా టీము గెలుస్తుందంటూ సామాన్యులను బెట్టింగ్ ఊబిలోకి లాగుతుంది. ఈ ప్రచారంతో ఫిక్సింగ్ అనుమానాలు మరింత బలపడుతున్నాయి. గతంలో దుబాయ్, కరాచి నుంచి నడిచే బెట్టింగ్ మాఫియా ఐపిఎల్ మ్యాచ్‌లపై వేల కోట్లతో బెట్టింగ్ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. క్రికెట్‌ను ఫ్యాన్స్ ఎంజాయ్ చేయడంలో తప్పు లేదు. కానీ బెట్టింగ్ జోలికి వెళ్లడం వల్ల జీవితం నాశనం చేసుకునే అవకాశం ఉంది. బెట్టింగ్ ద్వారా లాభపడేది మాఫియా తప్ప సామాన్య జనం కాదనే సత్యాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి బెట్టింగ్‌కు దూరంగా ఉండటం మంచిది. బెట్టింగ్ మాఫియాపై హెచ్చరిస్తున్న, నిఘా పెట్టిన బెట్టింగులను మాత్రం అడ్డుకోలేకపోతున్నారు. ఫలానా ఓవర్‌లో ఫలానా బాల్‌కు నాలుగు పరుగులు వస్తాయి, ఆరు వస్తాయి ఈ ఓవర్‌లో ఐదు పరుగులు వస్తాయని బెట్టింగ్ కాసే వెసులుబాటు ఉండటంతో ఎక్కువ మంది ఆన్‌లైన్ సైట్‌లకే ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తుంది. ఒక్కో మ్యాచ్‌లో ఏ జట్టు ఎంత స్కోరు చేస్తుంది, ఎన్ని ఫోర్లు, ఎన్ని సిక్స్‌లు, ఎన్ని వికెట్లు అని కూడా బెట్టింగ్ కాస్తారని బెట్టింగ్ రాయుళ్ల ద్వారా తెలుస్తుంది. ఏది ఏమైనా ఆన్‌లైన్ బెట్టింగ్ భూతానికి దూరంగా ఉండాలని, జీవితాలను నాశనం చేసుకోవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఇల్లులు దగ్ధం

**-ఒకరు సజీవ దహనం**
**-రూ 5లక్షల మేరక ఆస్తి నష్టం**



ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం గ్రామంలోని శివారు ప్రాంతమైన తాలూకా బంజర్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఇళ్లు పూర్తిగా దగ్ధం అయి, ఒకరు సజీవ దహనం అయిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఈవిషయంపై వివరాలు ఇలా ఉన్నాయి. షార్ట్ సర్క్యూట్‌తో షేక్ యాకూబ్, షేక్ గౌస్ అనే వారి ఇండ్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. రాత్రి సమయంలో కుటుంబ సభ్యులు పెద్దగా కేకలు వేస్తూ బయటికి రావడంతో ప్రాణాలను కాపాడుకోగలిగారు కానీ ప్రమాదవశాత్తు షేక్ గౌస్ బాధపడుతూ ఉండటం వలన బయటకు రాలేక అగ్నికి సజీవ దహనం అయ్యాడు. అందుబాటులో ఫైర్ ఇంజన్లు లేకపోవడంతో పంచాయితీ మంచినీటి ట్యాంకర్ ద్వారా మంటలను ఆర్పటానికి ప్రయత్నించారు.



మృతునికి కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కట్టుబట్టల తప్ప ఏమీ బయటకు తీసుకురాలేకపోయామని, సుమారు రూ 5లక్షల ఆస్తి నష్టం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక ఎస్ఐ చంద్రశేఖర్ సంఘటన స్థలాన్నికి చేరుకొని విచారణ చేపట్టారు. విషయం తెలుసుకున్న మండల తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాలకు ప్రభుత్వం వారి నుండి 30కేజీల బియ్యం, రూ 5వేల నగదును అందించారు. అనంతరం స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వం వారి నుండి ఎటువంటి సహాయం అందించాలన్న త్వరగా ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు అండగా ఉంటారని అధైర్య పడావల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

## ఘనీని పరామర్శించిన మాజీ జెడ్‌పిటిసి



ప్రజాపక్షం/బూర్గంపాడు: బూర్గంపాడు గ్రామానికి చెందిన పాత్రికేయులు మహమ్మద్ అబ్దుల్ ఘని అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పూర్తి చేసుకుని వారి నివాసానికి వచ్చారు. ఈవిషయం తెలుసుకున్న మాజీ జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని, మండల మైనారిటీ అధ్యక్షులు సాధిక్ పాషా, బిఆర్ఎస్ నాయకులు తోకల సతీష్, కోటా రమేష్, గంగరాజు యాదవ్, మంద ప్రసాద్, తోకల సాయి, గుండె సతీష్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

**పుష్పాలంకరణ వేడుకకు హాజరైన మాజీ జెడ్‌పిటిసి దంపతులు......**



పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురం పెద్దమ్మతల్లి గుడి దగ్గర శ్రీ భవాని ఫంక్షన్ హాల్ నందు చింతా రామిరెడ్డి, సరస్వతి దంపతుల ఏకైక కుమార్తె అలేఖ్యరెడ్డి పుష్పాలంకరణ వేడుకకు మాజీ జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత, రామకొండారెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈసందర్భంగా చిన్నారి అలేఖ్యరెడ్డిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



ప్రజాపక్షం/కరకగూడెంః కరకగూడెం మండలం మోతే గ్రామం నందు కాసు వెంకట్ రాజు జ్ఞాపకార్థంతో కొడుకు, కోడలు సంజీవ రాజ్, శశికళ నిర్వహించిన చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్, పోలబోయిన శ్రీవాణి, రాందాస్ నాయక్, ఎర్ర సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అశోక్, నాగేష్, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



ప్రజాపక్షం/కారేపల్లి: పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కారేపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పౌష్టికరమైన ఆహారాన్ని పేద ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగినటువంటి పేద మధ్యతరగతి ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలోనే రేషన్ షాపుల ద్వారా మరికొన్ని నిత్యవసర సరుకులు పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో రేషన్ డీలర్లు అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పొలగాని శ్రీను, మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, వాణిజ్య జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోల ఐలయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి టోనీ, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి హనీఫ్, మైనారిటీ సెల్ నాయకులు మజీద్ పాషా, ఎస్కే షఫీ, నాయకులు రామారావు, ఆదర్ల రాములు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల జన్మించినందుకు ఘన సన్మానం



ప్రజాపక్షం/కారేపల్లి:ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము మా ఇంటి మణి దీపం కార్యక్రమంలో భాగంగా గుంపెళ్లగూడెం గ్రామ పంచాయితీలోని మూతి రామకృష్ణస్వప్న దంపతులకు ఆడపిల్ల జన్మించినందుకు గాను వారిని శాలువా, సర్టిఫికెట్‌తో అధికారులు అభినందించారు. ఈకార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి నవీన్ బాబు, ఎంపీడీఓ సురేందర్, సూపర్వైజర్ దేవేంద్ర, గ్రామ పంచాయితీ కార్యదర్శి భూక్యా వెంకటేష్, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిజెపి నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ప్రజాపక్షం/ఖమ్మం టౌన్ :** బిజెపి నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఖమ్మం నగరంలోని త్రీటౌన్ ప్రాంతంలోని కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర పేరుతో పాదయాత్ర చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంపై దాడి, అంబేద్కర్ ఆశయాలను నీరుగారుస్తూ మహాత్మ గాంధీ స్ఫూర్తిని దెబ్బతీసేవిధంగా బిజెపి పాలన కొనసాగుతుందని ఆయన విమర్శించారు. కుల, మత వర్గం, వర్ణం పేరుతో అల్లర్లు సృష్టించి ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నారన్నారు. ఇలాంటివి తిప్పికొట్టడమే ఈ యాత్ర ఉద్దేశమన్నారు. ఈ దేశానికి, భావితరాలకు మంచి జరగాలని, వారి భవిష్యత్తుకు మంచి పునాదులు పడాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో త్రీటౌన్ ఇంచార్జి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, లక్ష్మి వెంకన్న, కన్నం వైష్ణవి ప్రసన్న, జిల్లా ఐఎన్‌టియుసి అధ్యక్షులు కొత్తా సీతారాములు, నగర ఓబిసి సెల్ అధ్యక్షులు బానాల లక్ష్మ ణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజడ్ల సత్యనారాయణ, నల్లపు శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, జాకీర్ హుస్సేన్, శంకర్, శ్రీశైలం, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరాలకు ఆదర్శం



**ప్రజాపక్షం/భద్రాచలం :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరాలకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐటిడిఎలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరయిన కలెక్టర్ జ్యోతిప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి అనదపు కలెక్టర్ వేణుగోపాలరావు, విద్యాచందనతో కలిసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం తలుచుకోగానే దొడ్డి కొమరయ్య గుర్తుకు వస్తారని, ఆయన గొర్రె కాపులు కుటుంబంలో 1927లో ఉమ్మడి వరంగల్ జిల్లా కడివెండి గ్రామంలో జన్మించారని చెప్పారు. ఆయన సాయుధ పోరాట స్ఫూర్తిని కలెక్టర్ కొనియాడారు. ప్రభుత్వం కొమరయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమాధికారి ఇందిర, ఏఓ రమాదేవితో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమ్మాయి పుడితే పండుగ చేసుకోవాలి

**-ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా అవకాశాలు కల్పించాలి**
**-స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్**




**ప్రజాపక్షం/కామేపల్లి :** అమ్మాయి పుడితే ఇంటిల్లిపాది పండుగ చేసుకోవాలని, అదృష్టం ఉన్న వాళ్లకు మాత్రమే ఆడపిల్లలు పుడతారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని ఆయన తెలిపారు. ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ గత బుధవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని రూపొందించి ప్రారంభించారు. అందులో భాగంగా గురువారం కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలోని ఉండేటి అమృత సుధాకర్ దంపతులకు 2025 ఫిబ్రవరి 18న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి వారి ఇంటికి గురువారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు అత్త, మామలను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా విద్య, వ్యాపార, ఆస్తి, అవకాశాలలో భాగం కల్పించాలన్నారు. అబ్బాయిలతో సమానంగా ఆడపిల్లలకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, మంచి విద్య, ఇతర ప్రాంతాలకు వెళ్లి ఏదైనా సాధించేందుకు ప్రోత్సాహం అందజేయాలన్నారు. అమ్మాయి ఆశించిన మేరకు




చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్లి గురించి ఆలోచించాలని, ఆడ పిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలన్నారు. అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టిన జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. అనంతరం కొత్తలింగాల అంగన్‌వాడీ కేంద్రంలో దాతలు డాక్టర్ జానకిరామయ్య, సరోజిని మనవడు అభి ఏర్పాటు చేసిన పవర్ ఇన్వర్టర్‌ను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. భవిత కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమంలో భాగంగా 20 మంది ఆడపిల్లలు పుట్టిన ఇండ్లకు వెళ్లి అధికారులు స్వీట్ బాక్స్, సర్టిఫికెట్లు అందించి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారా లీగల్ వాలంటీర్ల బాధ్యత కీలకం

**ప్రజాపక్షం/భద్రాచలం :** పారా లీగల్ వాలంటీర్ల బాధ్యత కీలకమైందని జిల్లాన్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి భానుమతి అన్నారు. గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పిల్లల ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలు, మానసిక వికాస కేంద్రాల్లోని వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. సంబంధిత అధికారుల దృష్టికి వారు చెప్పిన సమస్యలు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాల్సిన అసరం ఉందన్నారు. న్యాయ సంబంధిత విషయాలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. లీగల్ వాలంటీర్లు ప్రజలకు వారధిగా పనచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యుటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నిరంజన్‌రావు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ

**ప్రజాపక్షం/ దుమ్ముగూడెం:** మండల పరిధిలోని సీతానగరం రేషన్ దుకాణంలో గురువారం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావ్ సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకం ద్వారా ప్రతి పేదవాడి కడుపు నిండుతుందన్నారు. గతంలో సరఫర చేసిన రేషన్ బియ్యాన్ని ప్రక్క దోవ పట్టించిన సందర్భా దృష్యాట ఇకపై అటువంటి సమస్య తలెత్తదని ప్రతి ఒక్క పేదవాడికి ఈ పథకం ఎంతో దోహద పడుతుందంన్నారు. రాష్ట్రంలో సన్నబియ్యం అందించడం ఎంతో గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్ధార్ మామిడి అశోక్ కుమార్, సిఐ అశోక్ కుమార్ సివిల్ సప్లై డిటి,రేషన్ డీలర్లు,కొమరం ముత్తయ్య,నాయకలు తెల్లం హరికృష్ణ,, గ్రామస్తులు తదితరులు పాల్గోన్నరు.



# మత్స్యకారులకు శిక్షణ తరగతులు

**ప్రజాపక్షం/కూసుమంచి :** మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి సహకారంతో, భారతీయ వ్యవసాయ మరియు పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, ఖమ్మం జిల్లా, తెలంగాణ ఎస్టి (షెడ్యూల్ ట్రైబ్) మత్స్య కారులకు జరుగుతున్న జలాశయాలలో మత్స్య అభివృద్ధి యాజమాన్య పద్ధతులు అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం (3వ బ్యాచ్) 1వ రోజు విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనారు. గురువారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి.నాగులు నాయక్, జిల్లా మత్స్య అధికారి, సూర్యాపేట జిల్లా మాట్లాడుతూ, మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న జలాశయాలలో మత్స్య అభివృద్ధి యాజమాన్య పద్ధతులు అను ఈ శిక్షణ కార్యక్రమము గురించి మాట్లాడుతూ జలాశయాలు మత్స్యకారులకు జీవనాడుల లాంటివి అని వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క మత్స్యకారుల మీద ఉందని, అందుకు ఈ మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో చక్కగా ఉపయోగపడుతుందని అందువల్ల మీరందరూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకుని భవిష్యత్తులో మన తెలంగాణ రాష్ట్రాన్ని ఆక్వా హబ్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో సహకరించగలరని తెలిపారు. డాక్టర్ ఎం.శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ మాట్లాడుతూ, జలాశయాలలో మత్స్య అభివృద్ధి యాజమాన్య పద్ధతులు అను అంశంపై జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని మన తెలంగాణ మత్స్యకారులందరూ తప్పనిసరిగా సద్వినియోగపరచుకోవాలని, అందుకు మా వంతు సహాయ సహకారాలు మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని తెలిపారు. అదేవిధంగా బి.రవీందర్ మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మరియు భారతదేశంలో చేపల ఉత్పత్తి యొక్క ప్రస్తుత స్థితిగతుల గురించి తెలంగాణ మత్స్యకారులకు సంక్షిప్తంగా వివరించారు. జి.శ్రీనివాసరావు, బ్లాక్ టెక్నాలజీ మేనేజర్, ఆత్మ, అశ్వరావుపేట డివిజన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాట్లాడుతూ..... జలాశయాలలో చేపల పెంపకం చేపట్టాలంటే చేప పిల్లల ఎంపిక అనేది అతి ముఖ్యమైన అంశమని తెలుపుతూ మన జలాశయాలలో విడుదల చేయడానికి కావలసిన చేప పిల్లలు అన్ని ఒకే రంగు, ఒకే సైజు కలిగి చాలా చురుకుగా ఉండాలని తెలిపారు. అదే విధంగా జలాశయాలలో మత్స్యకారులు మంచి దిగుబడి సాధించాలంటే ఫింగర్ లింగ్ సైజు చేప పిల్లలు వేసుకోవాలని తెలిపారు.



# గోటి కోటి తలంబ్రాలు సమర్పించిన భక్తులు



**ప్రజాపక్షం/భద్రాచలం:** రాజమండ్రికి చెందిన రామభక్తులు భద్రాచలం చేరుకుని గోటితో వలిచిన కోటి తలంబ్రాలను రామాలయంలో కలషాలలో పెట్టి సమర్పించారు. ఈ సందర్భంగా గురువారం బృం ధంగా వచ్చిన సభ్యులు నెత్తిన కలషాలను పెట్టుకుని జై శ్రీరామ్ అంటు పెద్దపెట్టున నినాదాలు చేస్తూ ఆలయ మెట్లు ఎక్కుతూ ఆలయంలోనికి ప్రవేశించారు. అనంతరం గర్భ గుడిలో ప్రత్యేక పూజలు చేసిన వారు దేవస్థానం సిబ్బందికి గోటికోటి తలంబ్రాలను సమర్పించారు. తాము ప్రతీ ఏటా స్వామివారి కళ్యాణానికి గోటితో వలిచిన కోటి తలంబ్రాలను తీసుకొచ్చి సమర్పిస్తున్నట్లు భక్తులు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పనులు పూర్తి చేయండి



**- రైతులకు ఆర్థికలాభాలు వచ్చేందుకు కృషి**
**- వీడియో కాన్ఫిరెన్స్‌లో కలెక్టర్**

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి నుండి ఆయన జిల్లాలోని అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. జిల్లాలో పురోగతిలో ఉన్న ఉపాధిహామీ, జల్ సంచెయ్‌జేస్ భాగీదారి, నర్సరీలలో మొక్కల పెంపకం, తాగునీటి పైపుల మరమ్మత్తులు,రాజీవ్ యువవికాసం, అండన్వాడీల ఆధునీకరణ తదితర అంశాలపై ఆయన అధికారులతో మాట్లాడారు. గత ఆర్థిక సం.లో ఉపాధి లక్ష్యాన్ని సాధించినందుకు అధికారులను అభినందించారు. ఈ ఆర్థిక సం. కూడా లక్ష్యాలు అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. వ్యవసాయ భూముల్లో ఫాంఫాండ్ నిర్మాణాలను చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా సుమారు 52 వేల బోర్లు వ్యవసాయ భూముల్లో ఉన్నాయని, కనీసం 50వేల పౌండ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నిర్మాణం ద్వారా చేపల పెంపకం, ఆజోళ్ల పెంపకం వంటివి చేయచ్చని, తద్వారా రైతులు ఆర్థికాభివృద్ధి సాధిస్తారన్నారు. మన జిల్లాలో చేపడుతున్న ఫాండ్ త్రవ్వకాలు మునగ సాగువంటివి ఆదర్శంగా ఇతర జిల్లాలు తీసుకుని ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఇంకుడు గుంతల నిర్మాణం చాలా అవసరమని, నిర్మాణంలో ఉన్న ఇంకు డు గుంతల వివరాలు ఆన్‌లైన్ అప్లోడ్ చేయాలన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణాలు వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. నర్సరీల్లో ఖాళీగా ఉన్న జాగల్లో మందారం, మునగ చెట్లు వేయాలని, మునక సాగులో మన జిల్లా తమిళ నాడును మిం చాలన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి అన్ని రకాల చర్యలు తీసు కోవాలని, మరమ్మత్తుల పనుల్లో నాణ్యత పాటించకుంటే చర్యలు తుంటాయని, తాగునీటి పైపులైన్ల నిర్మాణాలు కావాల్సి ఉంటో సోమ వారం నాటికి ప్రతిపాదనలు పంపాలని చెప్పారు. మారుమూల ప్రాం తాల్లో ప్రతీ ఇంటికి తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫిరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జెడ్పి సిఇఓ నాగలక్ష్మి , సిపిఓ సంజీవరావు, హౌసింగ్ పిడి శంకర్, జిల్లా పంచాయితీ అధికారి చంద్రమౌళితో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాల సాధనే ప్రెస్‌క్లబ్ ధ్యేయం



**- పాల్వంచ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అబ్బురామ్, లెనిన్**





**ప్రజాపక్షం / పాల్వంచ :** గత అనేక సంవత్సరాలుగా పాల్వంచలో జర్నలిస్ట్ వృత్తిలో ఉంటూ, నివసించేందుకు సరి అయిన నీడ లేని అర్హులైన జర్నలిస్టు సోదరులకు ఇళ్ల స్థలాల సాధనే ధ్యేయంగా ప్రెస్‌క్లబ్ కమిటీ పని చేస్తుందని స్థానిక ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అబ్బురామ్, లెనిన్ అన్నారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మొదటి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గత నెల 17న ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ కోసం నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షులుగా అనుమలగుర్తి అబ్బురామ్, ప్రధాన కార్యదర్శిగా సంగీతం లెనిన్, కోశాధికారిగా గాడేపల్లి వీరభద్రం, ఉపాధ్యక్షులుగా జగదీష్, సహాయ కార్యదర్శిగా దారా శ్రీనివాస్ ఎన్నికైన విషయం పాఠకులకు తెలిసిందే. అయితే రెండు నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రెస్‌క్లబ్ గురువారం అత్యవసర సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి పట్టణ సీనియర్ పాత్రికేయులైన ఎం.డి.జైనుల్లాబుద్దీన్‌ను గౌరవ అధ్యక్షులుగా, రాళ్లబండి కృష్ణమూర్తిని గౌరవ సలహాదారులుగా ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అబ్బురామ్, లెనిన్‌లు, ఇతర పాత్రికేయులు కరతాళధ్వనుల మధ్య ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ..అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు పొందేలా పోరాటాలను కొనసాగిస్తామన్నారు. ఇళ్ల స్థలాల సాధన కోసం తమ కమిటీ తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. సభ్యులందరి సహకారంతో ప్రెస్‌క్లబ్ హుందాతనాన్ని పెంచే విధంగా మంచి కార్యక్రమాలు చేపడుతూ, అందరి సహకారంతో ముందుకు సాగుతామన్నారు. ఇండ్ల స్థలాలతో పాటు ప్రతి జర్నలిస్ట్‌కు హెల్త్‌కార్డు అందేలా చూస్తామన్నారు. అదేవిధంగా అక్రిడేషన్ కార్డు కూడా వచ్చేలా ప్రయత్నిస్తామన్నారు. కలిసికట్టుగా ఉంటూ, తమ సమస్యల సాధన కోసం ప్రెస్‌క్లబ్‌తో పాత్రికేయులంతా కలిసి రావాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైనా గౌరవ అధ్యక్షులు జైనుల్లాబుద్దీన్, గౌరవ సలహాదారులు కృష్ణమూర్తిలను పలువురు పాత్రికేయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జగదీష్, సహాయ కార్యదర్శి దారా శ్రీనివాస్, కోశాధికారి వీరభద్రం, సీనియర్ పాత్రికేయులు చంద్ర నరసింహారావు, ఇ.రఘు, బాలినేని సత్యనారాయణ, పవన్, రవీందర్, పి.పుల్లారావు, సోమేష్, బి.నాగేశ్వరరావు, నందిరాజు, బి.రమేష్, నజీర్, మహేష్, వెంగళరావు, సందీప్, అల్లాడ రమేష్, రజాక్, వెంకటనారాయణ, అక్బర్, మన్నా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోవాలి




**ప్రజాపక్షం/పాల్వంచ :** ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా అందిస్తున్న ప్రమాద భీమా సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఎస్పీ వీరభద్రస్వామి అన్నారు. గురువారం పాల్వంచ సబ్ పోస్ట్ ఆఫీసులో జరిగిన పోస్ట్ ఆఫీస్ పథకాల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ..అనుకొని ప్రమాదాల వల్ల కుటుంబ పెద్దలు మరణించినప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ భీమా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఒక సంవత్సరానికి రూ.520 ప్రీమియంతో రూ.10 లక్షల భీమా, రూ.749 తో రూ.15 లక్షల భీమా సౌకర్యం అందుబాటులో ఉందని ఆయన వివరించారు. అనంతరం ములకలపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన భాస్కరని రామరాజు ఇటీవల బైక్ ప్రమాదంలో మరణించగా, ఈ భీమా పాలసీ కింద ఆయన కుటుంబానికి రూ.10 లక్షల చెక్కును పోస్టల్ ఎస్పీ వీరభద్రస్వామి అందచేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ మాలోత్ వీరన్న, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ తెలంగాణ సర్కిల్ చీఫ్ మేనేజర్ భాస్కర్‌నాయక్, ఖమ్మం బ్రాంచ్ సీనియర్ మేనేజర్ రాజేష్, బ్రాంచ్ మేనేజర్ జగదీష్, ములకలపల్లి సబ్ పోస్ట్ మాస్టర్ కిరణ్‌కుమార్, పాల్వంచ సబ్ పోస్ట్ మాస్టర్ రూబిన్, మెయిల్ ఓర్సిల్ దుర్గా ప్రసాద్, పాండురంగాపురం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ బండి ఎల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

**-మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని**



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్:** కొత్తగూడెం నియోజకవర్గంలోని కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీల పరిధిలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులు, పాదచారుల దాహార్తిని తీర్చాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కమిషనరును ఆదేశించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ ఇంచార్జి కమిషనర్, పాల్వంచ కమిషనరైన సుజాతకు మంగళవారం ఫోన్ సమాచారం ద్వారా పలు సూచనలు చేశారు. శ్రీరామ నవమి సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కొత్తగూడెం, పాల్వంచ మీదుగా వేలాది మంది భక్తులు భద్రాచలం సీతారాముల కల్యాణ మహోత్సవానికి వచ్చి పోతుంటారని, వీరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పరిసర గ్రామాల నుంచి వివిధ పనులపై కొత్తగూడెం జిల్లా కేంద్రానికి, పాల్వంచ పట్టణానికి వచ్చే ప్రజలు తాగునీరు కోసం ఇబ్బందిపడకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని సూచించారు.

# అధునాతన హంగులతో రీడింగ్ రూమ్



**ప్రజాపక్షం/భద్రాచలం :** పోటీ పరీక్షలకు సిద్ధపడే వారి కోసం అధునాతన రీడింగ్ రూంను ఏర్పాటు చేయనున్నట్లు ఐటిడిఏ పిఓ రాహుల్ తెలిపారు. గురువారం పట్టణంలోని గ్రంధాలయాన్ని ఆయన సందర్శించి అక్కడ చేపడుతున్న భవన నిర్మాణాన్ని పరిశీలించారు. గ్రంధాలయంలో చదువుతునేందుకు సరైన పుస్తకాలు అందుబాటులో లేవని, దాతల సహాయంతో నడుస్తోందని, చదువుకునేందుకు సరైన పుస్తకాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు యువత తన దృష్టికి తీసుకొచ్చినట్లు పిఓ తెలిపారు. గ్రంధాలయ ఆవరణలో ఖాళీ ప్రదేశంలో రీడింగ్ రూం పనులు జరుగుతున్నాయని, మంచినీరు, ఇతర సదుపాయాలు, కుర్చీలు అన్ని మారుస్తున్నట్లు చెప్పారు. పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఓ వెంట ఇఇ చంద్రశేఖర్, హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 13న ఆదివాసీ జాతీయ అఖిలపక్ష సంఘాల జేఏసి సమావేశం

**ప్రజాపక్షం/భద్రాచలం –:** ఈనెల 13 ఆదివాసీ జాతీయ అఖిలపక్ష సంఘాల జేఏసి రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షులు చందా లింగయ్య దొర తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు అంశాలపై సుదీర్ఘమైన చర్చ ఉంటుందని, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొని జయప్రథం చేయాలని కోరారు.

# హెచ్‌సియు విద్యార్థులపై లాఠీ ఛార్జీ అమానుషం

**ప్రజాపక్షం/భద్రాచలం :** విద్యార్థులపై విచక్షణా రహితంగా కాంగ్రెస్ ప్రభుత్వం లాఠీ చార్జీచేయడం అమానుషమని బిఆర్ఎస్ విద్యార్థి సంఘ విభాగం నాయకులు కొలిపాక శివ అన్నారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ భూములను లాక్కునేందుకు ప్రభుత్వం యత్నిస్తుంటే విద్యార్థులు ప్రతిఘటించడంలో తప్పేముందని, విద్యార్థుల ఆరాటం, మూగ జీవాలన రోధన ప్రభుత్వానికి నకబడటం లేదా అన్నారు. ప్రకృతిని వినాశనం చేసేందుకు రేవంత్ సర్కారు కంకణం కట్టుకుందని, సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు మద్దతు అందుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆకోజ్ పృద్వి, జాగు సాయిరాం, గొల్ల గణేష్, రోహిత్ , పాషా తదితరులు పాల్గొన్నారు.

# మా ఊరు మణిదీపం ఐసిడిఎస్ నిర్వహణ

**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలంలోని గురువారం జీళ్ళ చెరువు పంచాయతీ పరిధిలో గోపాల్ రావు పేట గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మా ఊరు మన దీపం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా మన ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారంగా మా ఇంటి మణిదీపం అనే కార్యక్రమం నందు గోపాలరావుపేట గ్రామంలో గుడిపల్లి సంధ్య ఇంటి వద్ద ప్రోగ్రాం నిర్వహించారు. గుడిపల్లి సంధ్య మాధవరావుకి సన్మానం చేయడం జరిగింది. ఇంకా వారి తండ్రి తల్లికి కూడా చేయడం జరిగింది. స్వీట్ ప్యాకెట్ పళ్ళు అలాగే ప్రశంస పత్రం తో సన్మానించడం జరిగింది. గురువారం జరిగిన మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో కూసుమంచి మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీలత ఎమ్మార్వో కరుణ శ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, సిడిపిఓ కవిత, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రమాదేవి సువర్చల, ఏఎన్ఎం ఆశ అంగన్వాడి టీచర్లు, పాల్గొన్నారు.

# రైతుని రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి







**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలంలోని గురువారం నాయకన్ గూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామనీ, ఇందిరమ్మ రాజ్యంలో రైతును రాజును చేయాలనేదే మా తాపత్రయం, 25 లక్షల 65 వేల మంది రైతులకు రూ.రెండులక్షల లోపు రుణమాఫీ చేసాం. దేశ చరిత్రలోనే మొదటిసారిగా ధాన్యానికి క్వింటాకు 500 బోనస్ ఇచ్చాము. యాసంగిలో కూడా సన్న ధాన్యానికి 500 బోనస్ ఇస్తాం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వరి వేస్తే ఉరి అంటే ఈ ప్రభుత్వం బోనస్ ఇస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో పండించిన బియ్యాన్ని విదేశాలకు ఎక్స్పోర్ట్ చేస్తున్నాం ఇంకా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్నీ నెరవేరుస్తాం ఇప్పటి వరకు 5,400 కోట్ల రైతు భరోసా ఇచ్చాము మిగతా వారికి కూడా ఇస్తాము అన్నారు. మొన్న వానాకాలంలో పండిన పంట గతంలో ఎప్పుడూ పండలేదు. 1 లక్ష 53 వేల టన్నుల ఉత్పత్తి జరిగింది. కొనుగోలు కేంద్రాలు లేటైన రైతులు దళారులకు అమ్మొద్దు అన్నారు. పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారు అనంతరం, గంగమ్మ తల్లి ఆలయంలో మంత్రి పొంగులేటి పూజలు, మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి ఆలయాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి రూ. 50వేలను విరాళంగా అందించారు. అనంతరం గోపాల్ రెడ్డి కుటుంబానికి పరామర్శ ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరెడ్డి గోపాల్ రెడ్డి కుటుంబాన్ని మంత్రి పొంగులేటి పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చక్రస్నానం, మహా పుష్పాభిషేకం





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని యుపిహెచ్ కాలనీలో గల శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి చక్రస్నానం, వసంతోత్సవం, పూర్ణాహుతి, 18 రకాల పుష్పాలతో మహా పుష్పాభిషేకం వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. వసంతోత్సవం, ప్రత్యేక పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదిలక్ష్మిని పరామర్శించిన కలెక్టర్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆదిలక్ష్మిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం పరామర్శించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గార్డెన్ కార్మికురాలు ఆదిలక్ష్మి పాముకాటుకు గురై ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆమెను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు.

# అపురూపం గిరిజన జీవన విధానం

- ఆకట్టుకుంటున్న అడవిబిడ్డల ఆచారాలు
-సజీవ సంస్కృతికి ట్రైబల్ మ్యూజియం తార్కాణం
- అన్ని హంగులతో గిరిజన మ్యూజియం
- ఐటిడిఏ పిఓ దూరదృష్టి
- సిఎం చేతుల మీదుగా ప్రారంభానికి సిద్ధం











**ప్రజాపక్షం/భద్రాచలం :** ఈ ప్రపంచంలో ప్రత్యేక తెగగా గుర్తింపు పొందిన ఆదివాసీ గిరిజనతెగ జీవన విధానం నిజంగా అపురూపమే. అడవి తల్లి ఒడిలో ప్రకృతి సోయగాల నడుమ సాగిపోయే వారి బ్రతుకులు, కల్మషం లేని పలుకరింపులు వారికే సొంతం. ఈ అడవి బిడ్డల ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు, కళలు, పెళ్లితంతు, అడవి జంతువులు వేట వంటివి ఎంతో వినూత్నంగా, ఆకట్టుకునే విధంగా ఉంటాయి. తరాలు మారుతూ వస్తున్న క్రమంగా వారి పాతకాలపు గిరిజన ఆచార వ్యవహారాలు, పద్ధతులు అంతరించిపోకుండా భద్రాచలం ఐటిడిఏ కేంద్రంగా ఆకట్టుకునే రీతిలో గిరిజన మ్యూజియాన్ని ఏర్పాటు చేశారు. ఈ మ్యూజియంను సందర్శిస్తే ఆసాంతం ఆకట్టుకునేలా వారి సంస్కృతి, సాంప్రదాయ పద్ధతులు ఉట్టిపడతాయి. ఆ రోజుల్లో వాడిన పనిముట్లు, ఆయుధాలు,వ్యవసాయ వస్తువులు, ఇంటి వస్తువులు, పాతకాలపు మట్టి ఇళ్లు, గిరిజనుల వేషధారణ, కట్టుబాట్లు వంటివి శోభాయమానంగా సిద్ధం చేశారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు మంచి గుర్తింపుతెచ్చేందుకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అహర్నిశలు శ్రమించి ఏర్పాట్లను దగ్గరుండి చూసుకుంటున్నారు. శ్రీరామనవమికి వచ్చే భక్తులు విధిగా ఈ గిరిజన మ్యూజియాన్ని తిలకించి ఆనందపడేలా, గిరిజనుల కలుషితం లేని ప్రత్యేక వంటకాలు రుచి చూసేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మరో ప్రక్క చిన్నపిల్లలకు ఆహ్లాదాన్ని పంచేందుకు బోటింగ్, నెట్‌క్రికెట్ వంటి సౌకర్యాలను కూడా అందుబాటులోనికి తెచ్చారు. సర్వ హంగులతో ట్రైబల్ మ్యూజియాన్ని అందంగా తీర్చిదిద్దారు.

### సిఎం చేతులమీదుగా ప్రారంభం...

శ్రీరామ నవమికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నందున ఈ ట్రైబల్ మ్యూజియాన్ని ఆయన చేతులమీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపుగా అన్ని పనులు పూర్తయ్యాయి. వీటితో పాటు సిఎం మాఢ వీధుల విస్తరణ పనులకు కూడా శంఖుస్థాపన చేయనున్నారు. ముఖ్యమంత్రి రానుండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.